

# మాట్లాడుతూనే వుండండి

జి.ఆర్.మహర్షి

ప్రకృతిలో ఏదీ అంతరించిపోదు. ఇంకో రూపంలో ప్రత్యక్షమవుతుంది. ల్యాండ్‌ఫోన్లు అంతరించిపోయి కాయిన్‌బాక్సులుగా మిగిలాయి. ఒక్కోసారి రివర్సు జరుగుతుంది. బల్లి అనుకున్నది కాస్తా డైనోసార్‌గా మారి పోవచ్చు. ఇపుడు రేడియో కూడా డైనోసార్‌గా మారి చెవుల్ని తింటూ వుంది.

తిరుపతిలో రెండు స్టేషన్లున్నాయి. ఒకటి విని వినిపించు -లైఫ్ అందించు, రెండోది ఉల్లాసంగా ఉత్సాహంగా. ఈ రెండూ జాకీలు తెలుగు భాషను పీకిపాకం పెడుతుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వీళ్ళు మాట్లాడుతూనే వుండాలి. ఈ మాటలు మనకు టీ స్టాళ్ళలో , బస్సుల్లో, ట్రాఫిక్ జంక్షన్‌లో వినబడుతూ చెవుల తుప్పు వదిలిస్తూ వుంటాయి.

ఈ గోల ఎలా వుంటుందంటే..

ఒకే.. లిజ్నర్స్ , మీ కోసం మీ బిగ్ ఆర్‌జె వెంకట్.. ఇపుడు గాలివీధిలో ఒక కాలర్ వెయిట్ చేస్తున్నాడు.

'హలో..!'

"హలో సార్.. నా పేరు మునిరాజ.. ఎన్నో నెలలుగా నేను మీ ఫోన్ ట్రై చేస్తున్నాను.."

"అవునా.. లైన్ కలవలేదా.."

" అవును సార్.. లైన్ అంటే గుర్తుకొచ్చింది.. నేనో అమ్మాయికి లైన్ వేస్తున్నా సార్.. మీరు ఎలాగైనా లైన్ క్లియర్ చేయాలి సార్.. నా సందేశాన్ని నా ప్రియురాలికి పంపాలి".

తిరుపతిలో రెండు స్టేషన్లున్నాయి. ఒకటి విని వినిపించు -లైఫ్ అందించు, రెండోది ఉల్లాసంగా ఉత్సాహంగా. ఈ రెండూ జాకీలు తెలుగు భాషను పీకిపాకం పెడుతుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వీళ్ళు మాట్లాడుతూనే వుండాలి. ఈ మాటలు మనకు టీ స్టాళ్ళలో , బస్సుల్లో, ట్రాఫిక్ జంక్షన్‌లో వినబడుతూ చెవుల తుప్పు వదిలిస్తూ వుంటాయి.
ఈ గోల ఎలా వుంటుందంటే..

" ఓ ష్యూర్.."
" నేను నీ కోసం పుట్టాను
నువ్వు నాకోసం పుట్టావు
మనిద్దరి మధ్య ప్రేమ పుట్టింది"
"బ్రహ్మాండం మీలో గొప్ప కవి దాగున్నాడు"
"థాంక్సండి"
"అయితే వినండి ఈ సూపర్ హిట్ సాంగ్"

స్టేషను మారిస్తే..

"నాపేరు సుమతి.. నేను మా అమ్మకి సారీ చెప్పాలి"

"ఓ.. తప్పకుండా ఏమని సారీ చెప్తారు"

"మమ్మీ నేను నీకు ఉదయాన్నే గుడ్‌మాణింగ్ చెప్‌లేదు. సారీ మమ్మీ"

"ఓ.. థ్యాంక్యూ .. మీ మమ్మీ అంటే మీకంత ఇష్టమా"

"చాలా ఇష్టమండి.. నాకు చిన్నపని కూడా చెపదు.. చదుకోకపోయినా ఏం అనదు"

"మంచి మమ్మీ అన్నమాట"

"అవునండీ"

మనకిష్టమున్నా లేకపోయినా రేడియో వినక తప్పదు.. వినకపోతే వినిపిస్తారు.

❊ ❊ ❊ ❊ ❊

కొండమీద ఈ మధ్య పెళ్ళి జరిగింది. పెళ్ళికొడుకు ముచ్చటగా నాలుగో పెళ్ళి చేసుకుంటున్నాడు. పెళ్ళికి ఒక వీడియో కెమెరామెన్‌ని మాట్లాడితే ఇద్దరొచ్చారు. కొండమీద ఒకటి చెబితే రెండొస్తాయోమెనని అబ్బాయి అనుకున్నాడు. తీరా తాళి కట్టిన తరువాత రెండు మూడో పెళ్ళాలొచ్చి ఉతికారు. అప్పుడు తెలిసింది. ఇంకో కెమెరా, టివి ఛానెల్‌దని. ముందే తెలిసినపుడు పెళ్ళిని ఆపడం ధర్మం కదా అని అమ్మాయి తరపు వాళ్ళు ఛానెల్‌ని ప్రశ్నించారు. ఛానెల్ వాళ్ళకి వృత్తి ధర్మమే కాబట్టి వాళ్ళు చెప్పలేదు. సెన్సేషన్ ముందు సెంటిమెంట్ పనిచేయదు. కొంత కాలం క్రితం ఒక పసివాడు కిడ్నాపయినపుడు కూడా మీడియా అతి ఉత్సాహం చూపింది. ఫలితం అందరికీ తెలుసు. పూర్తిగా నిర్ధారించుకోకుండా స్క్రోలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని వేలమంది తల్లిదండ్రులు టెన్షన్‌కి గురైన సందర్భాలున్నాయి. తిరుపతి - కడప రోడ్డులోని ఒక స్కూల్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని వచ్చిన స్క్రోలింగ్ ఎంతమంది తల్లిదండ్రుల బిపి పెంచిందో అందరికీ తెలుసు. వృత్తి ముఖ్యమైనది. పవిత్రమైంది కూడా. అయితే ధర్మాధర్మాలు, న్యాయాన్యాయాల మీమాంస ఒకటుంటుంది. దాన్ని ఎవరికి వారే తమని తాము ప్రశ్నించుకుని నిర్ధారించుకోవాలి.

❊ ❊ ❊ ❊ ❊

ఈ మధ్య కొండకి నడుచుకుంటూ వెళ్ళాను. గాలిగోపురం దగ్గరికి వెళ్ళేసరికి కాళ్ళలో శక్తి సన్నగిల్లింది. అప్పుడు ఓ వ్యక్తి కనిపించాడు. సన్నగా బక్కపలచగా వున్నాడు. భుజం మీద నిండు గ్యాస్ సిలెండర్. ఆగుతూ, కూర్చుంటూ, చెమటలు కక్కుకుంటూ గమ్యస్థానం చేరాడు. గాలిగోపురానికి ఆ సిలెండర్ మోస్తే అతనికిచ్చే కూలి 70 రూపాయలు. బతుకు కోసం చేసే పోరాటం ఎంతటి బరువైనా మోయిస్తుంది.

❊ ❊ ❊ ❊ ❊

మనిషికి మట్టిమీద మమకారం. అందుకే భూమి కావాలంటాడు. కబ్జాలు చేస్తాడు.

కల్కి దేవుడి అవతారమని భక్తులు నమ్మితే నమ్మొచ్చు అదివాళ్ళ ఇష్టం. కానీ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా నమ్మి నిమ్మళంగా వుంటే ఎట్లా?

వీళ్ళకు ప్రజాసంక్షేమానికి మించిన వ్యక్తిగత అభిప్రాయం వుండడానికి వీల్లేదు, వుండకూడదు.

దురదృష్టవశాత్తూ మనదేశంలో వ్యక్తుల అభిప్రాయాల మేరకు ప్రభుత్వాలు నడుస్తాయి. ప్రజలు జీవిస్తారు లేదా మరణిస్తారు.

గొడవలు పడతాడు. హింసిస్తాడు. హింసపడతాడు. మట్టికి మనిషి మీద మమకారం. అది ఏ గొడవ చేయదు. నిశ్శబ్దంగా ఏదో ఒక నాడు తనలోకి తీసుకుంటుంది. సత్యహరిశ్చంద్ర శ్మశానవాటికకు ఈ మధ్య ఒక రచయిత అంత్యక్రియలకు వెళ్ళాను జీవితమంతా పాటలు, పద్యాలు, కథలు, నాటకాలు అంటూ కలవరించి బతికాడు ఆయన. జీవితంలో ఒక్క పుస్తకం కూడా చదవని ఒక అనామకుడి పక్కన మన్నుగా మారిపోయాడు.

---

ఈ మధ్య ఒక మిత్రుడు తిరపతికి వచ్చాడు. అతను రావడం ఇదే మొదటిసారి. తిరుపతిలోనే శ్రీవారి ఆలయం వుందనుకున్నాడు. అంతేకాదు వాళ్ళ ఊళ్ళో వున్న గుడిలాంటిదే ఇది కూడా అనుకున్నాడు. కొండ ఎక్కించి కొన్ని గంటల పాటు క్యూలో నించోపెడితే అర్థమైంది వెంకన్న లీల.

---

అమెరికాలో ఎక్కడైనా, ఏదైనా సందర్భంలో లక్షమంది ఒక చోట గుమిగూడుతారని తెలిస్తే ప్రభుత్వంలోని అన్ని శాఖలు అక్కడికి కదులుతాయి. మంచినీళ్ళు, భోజనాలు, ఏదైనా ప్రమాదం జరిగితే నివారణా ఏర్పాట్లు, ఫైర్ ఇంజన్లే, ట్రాఫిక్ జాం కాకుండా సమస్త చర్యలు ప్రతిదీ పద్ధతిగా జరుగుతుంది. అందుకే అక్కడ మానవ తప్పిదాలతో ప్రాణనష్టం జరిగే అవకాశం తక్కువ. మన దేశంలో ప్రాణానికి విలువేలేదు. కల్కి ఆశ్రమానికి లక్షలాది మంది వస్తారని తెలిసినా నిర్వాహకులు నిమ్మకు నీరెత్తినట్లున్నారు. ఎండకాలం దాహం జాస్తిగా వుంటుంది. మనిషికి కనీసం మూడు లీటర్లు అవసరమనుకున్న పదిలక్షల లీటర్లుకు పైగా మంచినీళ్ళవసరం. కనీసం పదివేల మందికి నీళ్ళందించలేకపోయారు. తొక్కిసలాట జరిగినపుడు ఆశ్రమ ఆవరణలో కనీస వైద్యసాయం లేదు. ఇంత ఘోరమైన తప్పిదానికి నిర్వాహకుల కంటే కూడా ఎక్కువ వైఫల్యం ప్రభుత్వ అధికారులది. లక్షలాది మంది వస్తారని వూహించడం పెద్ద కష్టమేమికాదు. కానీ కలెక్టర్, ఎస్పిలు తీసుకున్న జాగ్రత్తలు ఏమీలేవు.

కొండమీద ఈ మధ్య పెళ్ళి జరిగింది. పెళ్ళికొడుకు ముచ్చటగా నాలుగో పెళ్ళి చేసుకుంటున్నాడు. పెళ్ళికి ఒక వీడియో కెమెరామెన్‌ని మాట్లాడితే ఇద్దరొచ్చారు. కొండమీద ఒకటి చెబితే రెండొస్తాయోమెనని అబ్బాయి అనుకున్నాడు. తీరా తాళి కట్టిన తరువాత రెండు మూడో పెళ్ళాలొచ్చి ఉతికారు. అప్పుడు తెలిసింది. ఇంకో కెమరా, టివి ఛానెల్‌దని. ముందే తెలిసినపుడు పెళ్ళిని ఆపడం ధర్మం కదా అని అమ్మాయి తరపు వాళ్ళు ఛానెల్‌ని పశ్నించారు.

అంతా జరిగిపోయిన తరువాత విచారణలు మొదలెట్టారు. కనీసం ఆశ్రమ నిర్వాహకులపై బలమైన కేసు కూడా పెట్టలేకపోయారు. ఇక ప్రజాప్రతినిధులు మౌనంగా వున్నారు తప్ప ఆశ్రమానికి సంబంధించి పల్లెత్తుమాట మాట్లాడలేదు. కల్కి దేవుడి అవతారమని భక్తులు నమ్మితే నమ్మొచ్చు అదివాళ్ళ ఇష్టం. కానీ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా నమ్మి నిమ్మళంగా వుంటే ఎట్టా? వీళ్ళకు ప్రజాసంక్షేమానికి మించిన వ్యక్తిగత అభిప్రాయం వుండడానికి వీల్లేదు, వుండకూడదు. దురదృష్టవశాత్తూ మనదేశంలో వ్యక్తుల అభిప్రాయాల మేరకు ప్రభుత్వాలు నడుస్తాయి. ప్రజలు జీవిస్తారు లేదా మరణిస్తారు.

రచయిత:
ఎడిషన్ ఇన్‌ఛార్జ్,
సాక్షి దినపత్రిక, తిరుపతి